# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం | 22 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 7


## అదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో
# గ్యాస్ట్రాలజీ ఓపి సేవలు

### ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శాసనసభ్యులు పాయల్ శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఇక గ్యా స్ట్రాలజీ ఓపి సేవలు అందు బాటులోకి వచ్చాయి. ఇంతకా లం వైద్యులు లేకపోవడం వల్ల ఆ సేవలు నిలిచిపోయాయి. సోమవారం అదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గ్యాస్ట్రాలజీ ఓపి సేవలను ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్, ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఇక వైద్యుల నియామకం వల్ల ఆ సేవలు అందుబాటులోకి వ చ్చాయని, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పూర్తి అయి న తర్వాత వైద్యులు పూర్తిస్థా యిలో అందుబాటులో ఉంటే ఏ ఒక్క పేషెంట్ చికిత్స కోసం హైదరాబాద్ గాని నాగపూర్ గాని, మిగతా ప్రాంతాలకు పో వలసిన అవసరం ఉండద న్నా రు. యశోద అపోలో

..మిగతా 2లో



## అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు
# అరుదైన గౌరవం

### ప్రధాని చేతుల మీదుగా పురస్కారం అందుకున్న కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి) సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా సోమవారం అరుదైన పురస్కా రం అందుకున్నారు. జాతీయ స్థాయిలో అత్యు న్నత గౌరవం దక్కింది. సోమవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ నార్నూర్ మండ లానికి జాతీయస్థాయి ఆస్పిరేషనల్ పురస్కారాన్ని కలెక్టర్ రాజార్షి షాకు అందజేశారు. బ్లాక్ ఆస్పి రేషన్ ప్రోగ్రాంలో భాగంగా దేశం లోని మారుమూల ప్రాంతాలైన 426 బ్లాక్ లను ఎంపిక చేయ గా, వాటిలో టాప్ -5 లో నా ర్నూర్ మండలం ఉన్నత స్కో రును సాధించింది. పరిపాలన విభాగంలో అద్భుత ప్రగతి సూ చికలకు అనుగుణంగా ప్రతి ఏ టా అత్యున్నత పురస్కారాన్ని కేంద్రం అందిస్తోంది. ప్రధాన మంత్రి ప్రజాస్వామ్య పరిపాల న ఉత్తమ పురస్కారం'- 2024 కింద తెలుగు రాష్ట్రాల నుండి ఆదిలాబాద్ కలెక్టర్ అరుదైన అవార్డును అందుకోవడం విశే షం.పాలన అంశాల్లో నార్నూర్ అద్భుతమైన ప్రగతి..!ప్రగతిశీ ల బ్లాక్ ప్రోగ్రాం కింద కిందటే డాది దేశంలోని మారుమూల ప్రాంతాల్లో నవంబర్ 26 బ్లాక్ లను కేంద్రం ఎంపిక చేసింది. కేంద్ర రాష్ట్రాల నిధులతో పా టు సి ఎస్ ఆర్ నిధులను ఈ మండలానికి వెచ్చించి అభివృ ద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వేగి ర పరిచారు. క్షేత్రస్థాయిలో మా రుమూల గిరిజన గ్రామాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శి స్తూ అభివృద్ధి సంక్షేమ పథకా లను పకడ్బందీగా అమలుపరి చారు. జాతీయస్థాయి ప్రగతి సూచికల్లో ఐదవ స్థానాన్ని, తె లుగు రాష్ట్రాల్లో నార్నూర్ మం డలం ఆస్పిరేషనల్ అవార్డు కిం ద మొదటి స్థానంతో గౌరవం దక్కించుకొని అరుదైన అవార్డు ను సాధించడం పట్ల పలువు రు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై
# ప్రత్యేక చర్యలు

### కలెక్టర్ కుమార్ దీపక్



2



# భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి

### కలెక్టర్ కుమార్ దీపక్

3

## యాసంగి 2022-23 వరిధాన్యం బకాయిలు పూర్తిగా చెల్లించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** జిల్లాలో యాసంగి 2022-23 సంవత్సరానికి సంబంధించి వరిధాన్యం బకాయి ఉన్న రైస్ మిల్లర్లు బకాయిలను వెంటనే పూర్తిగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, రైస్ మిల్లర్లతో బకాయి చెల్లింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి 2022-23 సంవత్సరానికి గాను రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా ఆక్షన్ వరిధాన్యం బకాయి ఉన్న దాదాపు 87 కోట్ల రూపాయలను రైస్ మిల్లర్లు వెంటనే చెల్లించాలని, 1 కోటి రూపాయల లోపు ఉన్న వారు తక్షణమే చెల్లించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆక్షన్ వరిధాన్యం బకాయి పూర్తి చేసి యాసంగి 2024-25కు సంబంధించి వరిధాన్యం దిగుమతి చేసుకోవడానికి సంసిద్ధంగా ఉండాలని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫరాల అధికారి, అసిస్టెంట్ గ్రేడ్-1 అధికారి, జిల్లా రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మందమర్రి , ఏప్రిల్ 21 ( ప్రజాజ్యోతి ):** పట్టణంలోని పాత బస్టాండ్ మారుతి నగర్ లో సోమవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యే. సుమారు ఐదు లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో రోడ్డు డ్రైన్ ల పనులు జరుగుతున్నాయి అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ వివేక్ వెంకటస్వామి మంచి నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెత్తందారుల ఆగడాలకు బలైన కన్నయ్య కుటుంబానికి న్యాయం చెయ్యాలి

### బోడెంకి చందు, సీపీఎం చెన్నూరు ఏరియా కార్యదర్శి



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 21(చెన్నూరు)** పెత్తందార్ల ఆగడాలకు ఆత్మహత్యకు పాల్పడి అశువులు బాసిన నాయిని కన్నయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని, కన్నయ్యను దూసిస్తూ హింసించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ చెన్నూరు ఏరియా కార్యదర్శి బోడెంకి చందు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం చందు మాట్లాడుతూ, పెత్తందారుల దౌర్జన్యాల ఆగడాలను అరికట్టడంలో ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం విఫలం అయిందని, దీనివలన అమాయక ఆదివాసీలు, దళితులు, పేదలు అన్యాయాలకు గురౌతున్నరని, చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాల్లో పెత్తందార్ల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని పేదల జీవితాలతో వారు చలగాట మాడుతున్నారని, దీనిలో భాగంగానే నాయని కన్నయ్యలాంటి అమాయకుడు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన నాయిని కన్నయ్య ఆత్మహత్యపై ఈ రోజు వరకు స్థానిక బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో నోరు తెరవకపోవడం ఆశ్చర్యంగా ఉన్నదని, పెత్తందారులకు భయపడే వారంతా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అంటూ సీపీఎం తరపున ప్రశ్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా కన్నయ్య ఆత్మహత్యపై స్పందిస్తూ ఆయన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ఇంట్లో ఒక ఉద్యోగంతో పాటు 50లక్షల రూపాయల పరిహారం అందించాలని, కన్నయ్య పేరున అక్రమంగా పట్టా చేసుకున్న భూమిని తిరిగి పట్టా చేసి కన్నయ్య కుటుంబానికి ఇవ్వాలని చందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్యామల ఉమారాణి, బోండ్ల సరిత నాగజ్యోతి, సిడం సమ్మక్క, తుమ్మ రేణుక, భూధక్క, రాజేశ్వరి, సత్తక్క, ఎల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో గ్యాస్ట్రాలజీ ఓపి సేవలు

మొదటి పేజీ తరువాయి...

అయి న టువంటి గొప్ప పరికరాలు ఇ క్కడ అందుబాటులో ఉన్నా య న్నారు. ఆనాడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెనుక బడిన అదిలాబాద్ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మాణం చేయడం వల్ల, చిన్న విషయానికి అనారోగ్యానికి గు రై లక్ష రూపాయలు హైదరాబా ద్ వెళ్లి చికిత్సలు చేసుకోవా ల్సిన స్తోమత లేదన్నారు. కార్డి యాలజిస్ట్, తో పాటు మిగతా ఖాళీ పోస్టులను భర్తీ చేసేందు కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా నన్నారు. మహారాష్ట్ర యవత్ మాల్ ,నాగపూర్, హైదరాబాద్ లో లేనటువంటి సదుపాయా లు ఆదిలాబాద్ లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉన్నా యన్నారు. ఆదిలాబాద్ ఆసు పత్రి నుంచి ఏ ఒక్కరోకి కూడా హైదరాబాద్ ఇతర ప్రాంతాలు రిఫర్ చేయవద్దనే ఉద్దేశంతోనే వైద్య సేవలు అందించాలన్నా రు. 92 శాతం ఆస్పత్రిలో డాక్ట ర్ కోరతాలేదన్నారు. మిగతా సమస్యలను ఉన్నతాధికారు లతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కా రం దిశగా కృషి చేస్తామన్నారు. త్వరలో జరగబోయే రివ్యూ స మావేశంలో ఎంపీతో కలిసి ఆ సమావేశంలో పాల్గొని సమస్య లను వివరిస్తామన్నారు.



## లక్షెట్టిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నిక

**లక్షెట్టిపేట,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** లక్షెట్టిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం మోహన్ రెడ్డి,నరహరి శ్రీధర్ రెడ్డి లు తెలిపారు.మండల అధ్యక్షులుగా సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రత్నాకర్ రెడ్డి, రజుకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బోడ సతీష్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా వినోద్ రెడ్డి,సంతోష్ రెడ్డి, అనంత్ రెడ్డి,ప్రచార కార్యదర్శిగా కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కోశాధికారిగా బుచ్చిరెడ్డి,సలహాదారులుగా కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,భూమ్ రెడ్డి, చుక్కారెడ్డి,బాపు రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి,బోడ సతీష్ రెడ్డి లు మాట్లాడుతూ రెడ్డిల సంక్షేమం కోసం తగిన కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

### కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామానికి చెందిన రెడ్డి స్వామి తన భూవివాదం విషయంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామానికి చెందిన ఆత్మకూరి అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన ఎండి. అప్సర్ ఖాన్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయించడంతో పాటు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామానికి చెందిన కొక్కర లక్ష్మి తాను గతంలో కొనుగోలు చేసిన భూమి నుండి జాతీయ రహదారి విస్తరణలో కొంత భూమి పోయిందని, మిగిలిన భూమికి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామానికి చెందిన బియ్యాల శంకర్ తనకు గ్రామ శివారులో గల భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన ఎస్. అంజయ్య తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి నిషేధిత జాబితాలో చేర్చబడిందని, సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణంలోని విద్యానగర్కు చెందిన ఆవుల నిర్మల తన తండ్రికి హాజీపూర్ మండలం వేంపల్లి శివారులో లావుని పట్టా భూమి ఉందని, ఆన్లైన్ రికార్డులలో ఇతరుల వివరాలు చూపుతున్నాయని, ఈ విషయంపై విచారించి తన తండ్రి మరణించినందున ఇట్టి భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన మెరుగు పోసు తనకు వంశ పారంపర్యంగా సంక్రమించిన భూమికి సంబంధించి హద్దులు నిర్ణయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నామని, ఇట్టి భూమికి సంబంధించి హైకోర్టు నందు కేసు కొనసాగుతుందని, భూమి హద్దులు సమర్పించవలసి ఉన్నందున త్వరగా హద్దులు నిర్ణయించి ఇవ్వగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బి.ఐ.ఎస్. కేర్ యాప్ కి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ శాఖలు మార్కెట్ లోని ఉత్పత్తులు, బి.ఐ.ఎస్. ప్రమాణాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఉత్పత్తుల నాణ్యత ప్రాముఖ్యత గురించి తెలిసి ఉండాలని, ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు కేర్ యాప్ ఉపయోగపడుతుందని, ప్లే స్టోర్ ద్వారా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఉత్పత్తి ప్రామాణికత, లైసెన్స్ గడువు, లైసెన్దారుని వివరాలు తెలుసుకోవచ్చని, హెచ్.యు.ఐ.డి. హాల్ మార్క్ గల ఆభరణాల ప్రామాణికత తెలుస్తుందని తెలిపారు. వినియోగదారులు తాము కొనుగోలు చేసే వస్తువుల విషయంలో బి.ఐ.ఎస్. యాప్ ద్వారా సరైన వాటిని కొనుగోలు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఐ.ఎస్. జిల్లా ప్రతినిధి రాళ్ళబండి రాజన్న, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోడు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

### భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 21(చెన్నూర్).** కోటపల్లి మండలంలోని పోడు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ హెచ్చరించారు ఈరోజు కోటపల్లి మండలంలోని పిన్నారం .ఎస్ఎన్పై బొప్పారం ఎడగట్ట గ్రామాల పోడురైతులతో కలిసి ఎఫ్ డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కొందరు అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి వారి సూచన మేరకు ఎంపిక చేసిన రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇది సరి అయింది కాదని ఫారెస్ట్ అధికారులు అందరూ పోరు రైతులను ఒకే రకంగా చూడాలని అధికార పార్టీ అండదండలు డబ్బులున్న రైతులను చూసి చూడకుండా వదిలేసి బీద రైతులను మాత్రం హింసలకు గురిచేస్తున్నారని ఎడ్లు నాగలి సైతం గుంజుకొని వెళ్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు నాలుగు గ్రామాలలో ఇదివరకే ఫారెస్ట్ అధికారులు అడవి ప్రాంతం చుట్టూ ట్రేంజ్ ఏర్పాటు చేశారని దాని ఇవతల ఉన్న రైతులు మాత్రమే వ్యవసాయం చేసుకుంటున్నారని వారిని కూడా వేధించి చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు మరోసారి పోడు రైతుల్లో అంతరాలు చూపిస్తే సహించేది లేదని గతంలో పోడు చేసిన ప్రతి రైతును వ్యవసాయం చేసుకోవడానికి అనుమతించాలని ఆయన అన్నారు. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేషన్ గారి దృష్టికి త్వరలోనే తీసుకొని వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల అధ్యక్షులు మంత్రి రామయ్య సీనియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం కౌన్సిలర్ కమల శ్రీనివాస్ సీనియర్ నాయకులు కొరకొప్పుల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మంచి నీరు,కరెంటు సౌకర్యం కల్పించాలి

### చెన్నూర్ ఎంపిడిఓకు సీపీఎం వినతి పత్రం

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 21(చెన్నూర్).** చెన్నూరు మండలం బావురావు పేట గ్రామ పంచాయితీ పరిధిలోని కనికరపు రాజన్న కాలనీ పేదలందరు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంచి నీరు,కరెంట్ సౌకర్యం కల్పించాలని స్థానిక ఎంపీడీవో గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బోడెంకి చందు చెన్నూర్ సిపిఎం ఏరియా కార్యదర్శి మాట్లాడుతూ పేదలు రెండు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అక్కడే నివసిస్తున్నారు. కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేవని పేదలకు మంచినీరు, కరెంటు సౌకర్యం, రోడ్లు నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్యామల ఉమారాణి, సమ్మక్క, నాగజ్యోతి, సరిత,కరీమా, రేణుక, రాజేశ్వరి, బుధక్కసత్యక్క,ఎల్లక్క లస్మక్క,మంత్రి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి

## కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల రైతువేదికలో భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, తహశిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మస్కాపూర్‌లో పచ్చళ్ల యూనిట్ కేంద్రం ప్రారంభం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి )** భారత ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పతకం సహకారంతో మత్స్యగ్రంథి మల్టీస్టేట్ ఫిషర్ మెన్ కోఅపరేటివ్ సొసైటీ లిమిటెడ్.(వెజ్%ఉ% నాన్ వెజ్ పచ్చళ్ళ తయారీ కేంద్రం) సోమవారంనిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో మొదటి యూనిట్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ నాబార్డ్ డిడిఎం వీరభద్రు మత్యగ్రంథి చైర్మన్ రాజయ్య మత్యగ్రంథి చీఫ్ ప్రమోటర్ పుల్లబోయిన రాజయ్య మత్యగ్రంథి జిల్లా ఇంచార్జ్ పిట్టల విజయ బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ ఆకులశ్రీనివాస్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకంమహేందర్ బీజేపీ మండలఅధ్యక్షులు పుప్పాలఉపేందర్ పిట్టలభూమన్న,చిలుకూరి. తిరుమల గిరిఇనుములస్వామి నల్లరవీందర్ రెడ్డి, పడిగేలా అశోక్ కంతి. లింబాద్రి,దపన్నెల.సురేష్, పంజాల.శివ,శాతం పోతారాజు,అడిదెల.మహేష్, బాశెట్టిసుధాకర్, ఐనవేనినర్సయ్యసొసైటీ యూనిట్ సభ్యులు,బీజేపీ నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు



## విజ్ఞాన శాస్త్రాలపై ఉచిత సైన్స్ శిక్షణ శిబిరం: కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):వేసవి సెలవులలో జిల్లా కేంద్రంలోని సైన్స్ కేంద్రంలో విజ్ఞాన శాస్త్రాలపై ఉచిత సైన్స్ శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబులతో కలిసి సైన్స్ సమ్మర్ క్యాంప్ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మక విద్యను ప్రోత్సహిస్తూ విద్యార్థి దశ నుండి విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుకునేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో వేసవి సెలవులలో ఈ నెల 25వ తేదీ నుండి 12 రోజుల పాటు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గల జిల్లా సైన్స్ కేంద్రంలో ఉచిత సైన్స్ శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నూతన ఆవిష్కరణలు రూపొందించడంలో మమేకమై భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. శిబిరం కొరకు ఇప్పటి వరకు 212 మంది విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకున్నారని, ప్రభుత్వ సంబంధిత పాఠశాలలో 9, 10 తరగతుల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 6 నుండి 10 తరగతుల వరకు ఉన్న పాఠ్యాంశాల సైన్స్ ప్రయోగాలను విద్యార్థులతో ప్రత్యక్షంగా చేయించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, గూగుల్ ఫారం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులలో జిల్లాలో మొత్తం 100 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలతో పాటు ప్రజలకు అందుబాటులో పోలీసులు ఉండాలి

### సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతలతో పాటు పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులతో పాటు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైలు సిఐలు ఎస్హెచ్వోలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్ర తలతో పాటు ప్రమాదాలు మారకద్రవ్యాల నివారణతో పాటు మహిళలకు ప్రత్యే కంగా షీ టీం పోలీస్ అక్క నారిశక్తి తదితర టీములుగా ఏర్పరిచి పోలీస్ వ్యవస్థలో మరింత మెరుగుపరచామన్నారు అయితే సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులతో పాటు సిఐలు ఆపైన డిఎస్పిఎస్పి స్థాయిలో అన్ని రకాల కేసులను సమీక్షించుకోవాలని ఆదేశించారు గ్రామాల్లో పోలీస్ అధికారుల ఇన్చార్యుల తీరుతున్నలు ఎప్పటికప్పుడు తెలుసుకొ వాలన్నారు గ్రామ మండల పట్టణ స్థాయిలో ఎప్పటికప్పుడు నేర చరిత్రలు టాపిక్ సమస్యల్ని చర్చించుకోవాలన్నారు సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి




ఏఎస్పీలు అవినాష్ కుమార్ రాజేష్ మీనా ఇన్స్పెక్టర్లు అజయ్ నైలు గోపీనాథ్ గోవర్ధన్ రెడ్డి ప్రేమ్ కుమార్ ప్రవీణ్ కుమార్ కృష్ణ మల్లేష్ సమ్మయ్య తో పాటు ఆరే రామ్ నిరంజన్ రావు రమేష్ జిల్లాలోని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు ప్రొఫెషనల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అందవచ్చిన ఉపాధి

### ఫలించిన 16ఏళ్ల ముదిరాజుల పోరాటం
### పెద్ద చెరువులో వాటాపై హర్షం.

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 21(చెన్నూరు)** చెన్నూరు పెద్ద చెరువు వాటాకై ముదిరాజులు చేసిన పోరాట ఫలితం ఎట్టకేలకు అందవచ్చింది. సోమవారం రోజున పట్టణంలోని పెద్ద చెరువులో చేపలు పడుతూ పలువురు ముదిరాజ్ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. గత 16ఏళ్ల క్రితం పెద్ద చెరువుపై కోల్పోయిన తమ హక్కులను తిరిగి సాధించుకోవడానికి ఇంత కాలం పట్టిందని, కుల పెద్దలు తమ హక్కుల కోసం నాయకులు, అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగడమే కాకుండా, ఆందోళనలు, నిరసనలు నిరాహార దీక్షలు చేపట్టి ముదిరాజుల సంక్షేమమే ద్యేయంగా వారు చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, వారి పోరాటాలను మరువలేమన్నారు. పెద్ద చెరువులో తాము పొందిన వాటా ఫలితంగా నేడు దాదాపు 5వందల మందికి ఉపాధి అందుతుందని, ప్రభుత్వం మరింత సహకారం అందించాలని, చేపల పెంపకానికి అనుకూలంగా ఉన్న పెద్ద చెరువుకు సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున చేపల పంపిణీ చేసి ముదిరాజుల అభివృద్ధికి సహకరించాలని వారు కోరుతున్నారు.

## భూభారతి పై మండల స్థాయి అవగాహన సదస్సు



**జైనూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైలు మండల కేంద్రంలోని గౌరీ గ్రామంలో నేడు భూభారతి పై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జైనూర్ తహశీల్దార్ ఆడ బీర్షావ్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం గౌరీ గ్రామపంచాయతీ రైతు వేదికలో మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహిస్తుమన్నారు. ఈ అవగాహన సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల రైతులు ప్రజలు పాల్గొనలని తాహసిల్దార్ ఆడ బీర్షావ్ కోరారు.



## కాలభైరవ స్వామిని దర్శించుకున్న బాసర భక్తులు

**బాసర ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు నవీపేట్ మండల్ బినోల లో కాలభైరవ స్వామిని బహుళ అష్టమి నీ కాలభైరవ అష్టమిగా భావించి బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు గోదావరి నుండి నీరు తీసుకొచ్చి మహా జలాభిషేకం చేసి ప్రత్యేక అలంకరణ చేశారు ప్రత్యేక పూజలు చేసి కాలభైరవ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.



## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**కాగజునగర్ టౌన్,ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ):** కాగజ్ నగర్ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆయా దుకాణాలలోని రిజిస్టర్ లను పరిశీలించారు. దుకాణాలలోని ఉన్న నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు మరియు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా నిషేధిత నకిలీ విత్తనాలను విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, అధిక ధరలకు విత్తనాలను విక్రయించకూడదని అలా విక్రయించినట్లు దృష్టికి వచ్చినట్లయితే లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాగజునగర్ ఏవో రామకృష్ణ సిబ్బంది ఉన్నారు.

## ఆదర్శం నిలుస్తున్న ఆర్టీసి కండక్టర్ సురేష్



**మావలా ఏప్రిల్ 21(ప్రజ్యాజ్యోతి).** ఆదిలాబాద్ జిల్లా : ఆదిలాబాద్ జిల్లా నుండి నిర్మల్ వైపుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సులో విపరీతంగా రద్దీ మరియు రద్దీకి తోడుగా విపరీతమైన వేడి ఇలాంటి సమయంలో చంటి పిల్లలతో ప్రయాణాలు చాలా కష్టతారమైనవి,ఈ లాంటి సంఘటనే ఆదిలాబాద్ డిపోకు చెందిన %+18 ు% 0270 ఎక్స్ప్రెస్ బస్సులో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ సురేష్ దృష్టికి వచ్చింది, నాలుగు నెలల పసి బిడ్డతో బస్సు ఎక్కిన ఆ మహిళ ప్రయాణికురాలిని గమనించిన కండక్టర్, ఆ మహిళాకు ఆ బస్సులో ఎక్కడ సిటు దొరకక పోవడంతో సమయానికి స్పందించిన కండక్టర్ సురేష్ తన కుర్చీలో ఆ తల్లీ బిడ్డలను కూర్చోబెట్టి మానవత్వాన్ని చాట్టుకునాడు, ఆ మహిళా ప్రయాణికురాలి ప్రయాణ ప్రాంగణం చేరే వరకు కండక్టర్ సురేష్ సానుకూలంగా స్పందిచడం పట్ల తోటి ప్రయాణికులు అభినందించారు.



## వివాహ శుభాకార్యానికి హాజరైన గజానంద్ నాయక్

**నార్నూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ చౌహాన్ కైలాష్ వందన దంపతుల కుమార్తె వివాహం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. వివాహ శుభకార్యంలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ లి హాజరై నూతన వధు వరులకు శుభాకాంక్షలు తెలిపి కలకాలం సుఖంగా జీవించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, ధర్మేందర్ ఆడే, %ూాజూ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మాజీ ఉప సర్పంచ్ చౌహాన్ మహేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, జ్ఞానోబా పుష్కర్,యశ్వంత్ రావ్ చౌహాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరావ్ లోఖండే, బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతి రాథోడ్, కాంతారావ్ బాలాజీ కాంబ్లె, బిఆర్ యస్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఖాసీం, పాల్గొన్నారు.



## ఎండదెబ్బ తగలి ఒక్కరు మృతి

**నార్నూరు ఏప్రిల్21( ప్రజా జ్యోతి):** భారీ ఎండల కారణంగా మండలం లోని భింపుర్ గ్రామానికి చెందిన చవాన్ కేశవ్ (60) ఎండా దెబ్బ తగిలి మృతి చెందినట్లు గా కుటుంబ సభ్యుల చుట్టాలు తెలిపారు.వడ్డెర సంఘము జిల్లా అధ్యక్షులు గుంజ చిన్న మాట్లాడుతు గత 15 రోజుల నుండి జాతీయ ఉపాధి పనులకు వెళ్తినట్టలుగా ఆయన అన్నారు. ప్రభుత్వం పేద కుటుంబానికి ఆసరాగా ఉంటూ 10 లక్షలు ఇవ్వాలి నీ డిమాండ్ చేశారు వారి వెంట ఎలపా తదితరులు పాల్గొన్నారు.



## బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే**

**ప్రజల సమస్యలను తెలుసు కొని ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సూచనలు**

**జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** బాధితుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల విభాగం ప్రజావాణి నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదుదారులు వచ్చి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితుల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు.సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయం లో ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్, వచ్చిన ప్రజా సమస్యలను తెలుసుకొని సత్వరమే పరిష్క రించి న్యాయం చేయాలని సం బంధిత అధికారులకు సూచిం చారు. ప్రజా ఫిర్యాదుల విభా గం లో సోమవారం జిల్లా పోలీ సు ముఖ్య కార్యాలయం లో జిల్లా నలుమూలల నుండి 12 మంది ఫిర్యాదులు రాగా వారి సమస్యలను ఓర్పుగా విన్న జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్, వారి సమస్యలను పరి ష్కరించాలనే దిశగా సంబంధి త పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి దేశానిర్దేశం చే శారు. ప్రజా ఫిర్యాదుల విభా గంలో పలు కుటుంబ కలహాల సమస్యలు, భార్యాభర్తల సమ స్యలు, రావడం వాటిని పరి ష్కరించే దిశగా సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందని, అదేవిధం గా భూతగాధాలు, ఆస్తి తగా దాల విషయంలో చట్ట ప్రకారం న్యాయపరంగా నడుచుకోవా లని సూచించారు. వచ్చిన ఫి ర్యాదులను ఎప్పటికప్పుడు స మీక్షిస్తూ ఫిర్యాదుదారుల సమ స్యల పరిష్కారం అనంతరం రిపోర్టు దాఖలు చేయాలని సూచించారు.

### ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి

## దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ఆర్.సి. మేనేజర్ జి. సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి, సిం౦, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18-30 సం.ల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ లోగా తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ నెల 28వ తేదీన శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, వివరాలకు 9502786438 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పోలీసుల అనుమతి లేకుండా డీజేలు నిర్వహించరాదు

**అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి**

**రాత్రి పది గంటల తర్వాత డీ జే, మ్యూజిక్ శబ్దాలకు అను మతి లేదు**

**డీజే ఓనర్స్ తో ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సమావేశం**

**నిబంధనలు ఉల్లంఘించిన డీజే లు సీజ్, వారిపై చర్యలు**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ప ట్టణంలో జిల్లాలో రాత్రి 10 గం టల తర్వాత ఎలాంటి డీజే శ బ్దాలకు కానీ మ్యూజిక్ శబ్దాల కు గాని అనుమతులు లేవని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో డీజే ఓనర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆదిలాబాద్ డిఎస్పి మా ట్లాడుతూ ఆదిలాబాద్ సబ్ డి విజనల్ పరిధిలో డీజే ఏర్పా టుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు గైడ్లై న్స్ ప్రకారం రెండు బాక్సులకు మించి శబ్దాలను వచ్చే విధం గా డీజే ఏర్పాటు ఉండకూడద ని అందులో ఎలాంటి ఊఫర్స్ లను ఏర్పాటు చేసి శబ్ద కాలు ష్యానికి ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉండరాదని సూచించారు. చట్ట ఉల్లంఘన లకు పాల్పడిన వారిపై చర్య లు తీసుకోబడుతూ, డీజే సీజ్ చేయబడుతుందని హెచ్చరిం చారు. శబ్ద కాలుష్యం వల్ల ప్ర జలకు గుండె సమస్యలతో బా ధపడుతున్న ప్రజలకు, చిన్న పి ల్లలకు ఎలాంటి ఇబ్బందులు క లగకుండా పోలీసు సిబ్బందికి సహకరిస్తూ డీజేలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్,ఎస్ఐలు అశోక్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించండి

**అదనపు కలెక్టర్ శ్యామల దేవి**

**అదిలాబాద్ ప్రజావాణిలో 90 దరఖాస్తులు**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ ల దేవి ఆదేశించారు. ప్రతీ సో మవారం నిర్వహించే ప్రజావా ణి లో భాగంగా వివిధ మండ లాల నుండి వచ్చిన దరఖాస్తు దారుల నుండి దరఖాస్తులను అదనపు కలెక్టర్ శ్యామలా దే వి స్వీకరించారు.ఈ సందర్భం గా ప్రజవానికి 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజా వాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెనువెంటనే పరి ష్కరించాలని ఆమె అధికారు లకు సూచించారు.



## పోషణ పక్వాడపై అవగాహన కార్యక్రమం

**ఐసిడిఎస్ సూపర్ వైజర్ భారతి**

**వాంకిడి, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి)** చిన్నారులందరికీ పోషకాహారం తప్పనిసరి అని ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి తెలిపారు. వాంకిడి మండలములోని ధాబా గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పౌష్టికాహారం లోపిస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అన్నదాన ప్రసాదం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం అవసరమన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పాలు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంలో లోపం తలెత్తినట్లయితే ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతోందో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ తాజా సర్పంచ్ సుమిత్ర, ఉమాదేవి, శంకరమ్మా, ఆత్రం గౌరు బాయి, ఏం విమల, ఉప్రే రేవతి,దొంగ్రె లలిత, గేడం అనిత, ఆశా వర్కర్స్ బాగుబాయ్, పాల్గొన్నారు.



### గిరిజనుల సమస్యలకు

## సత్వర పరిష్కారం

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**

**ప్రజావాణి కి 65 దరఖాస్తులు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** మారుమూల గ్రామీణ ప్రాంతాలలో గిరిజనులు ఎదు ర్కొంటున్న సమస్యలకు సత్వ ర పరిష్కారం చూపాలని ఐటి డిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త ఆదేశించారు.సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్ లో నిర్వహించిన ప్ర జావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను ఐటిడి ఎ పిఓ ఖుష్బూ గుప్తా స్వీకరిం చారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జి దారుల నుండి అర్జీలను స్వీక రించి సంబంధిత అధికారులు కు తక్షణమే పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా త్రా గునీటి సమస్య, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్,వ్యవసాయ, రె వెన్యూ శాఖలకు సంబంధించి న దరఖాస్తులు వచ్చాయని, స మస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబం ధిత శాఖల అధికారులను ఆదే శించారు. ఈ ప్రజావాణి లో సంబంధిత అధికారులు, తది తరులు పాల్గొన్నారు.



## ఊరికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా సిసిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ హిల్స్ కు చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయురాలు లావణ్య తన కుమారుడితో కలిసి బంధువుల పెళ్లి నిమిత్తం గోదావరిఖనికి ఈనెల 18వ తేదీన వెళ్లి నిన్నటి రోజు ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారం తో పాటు 5000 రూపాయల నగదు దొంగలించకు వెళ్లారని వాటి విలువ మొత్తం సుమారుగా 4 లక్షల 25 వేల వరకు ఉంటుందని సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# 108 సిబ్బందికి వేసవి తాపం నుండి ఉపశమనం

**తన సొంత ఖర్చులతో**

**కూలర్ అందజేసిన ఇచ్చోడ మాజీ ఉప సర్పంచ్**

**ఇచ్చోడ రూరల్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** జిల్లాలో తీవ్రమైన ఎండలతో జిల్లా వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.జిల్లా కేంద్రం తో పాటు మండల కేంద్రాల్లో జన సంచారం తగ్గింది..ఏప్రిల్ 16 నుండి ఉష్ణోగ్రతలు మధ్యా హ్నం నుండి ఒకే సారి 40 డిగ్రీ లు దాటడం తో జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి నేపథ్యంలో రాత్రి పగ లు తేడా లేకుండా ఏ క్షణం లో నైనా అత్యవసర సమయంలో ఫోన్ రాగానే క్షణాల్లో అక్కడి చేరుకుని వారికి వైద్యం అందే లా కృషి చేసే 108 వారి సేవ లు అమూల్యమైనవి. ప్రస్తుత ఉష్ణోగ్రతల నుండి 108 సిబ్బం ది కాస్త ఉపశమనం కలిగించ డం కోసం ఇచ్చోడ మేజర్ గ్రా మ పంచాయతీ మాజీ ఉప స ర్పంచ్ లోక శిరీష్ రెడ్డిమార్కెట్ యార్డులో గల 108 సెంటర్ కి తన సొంత ఖర్చులతో కూలర్ కొని 108 సిబ్బందికి అందజేశా రు. దీంతో మండల కేంద్ర వా సులు హర్షం వ్యక్తం చేశారు. 108 సిబ్బంది ఈ.యం. టీ.లు జి.రాకేష్, పి.అనిల్ , పైలెట్ లు గణేష్, సింగారం వినోద్, బౌసింగ్, లక్ష్మణ్ లు కూలర్ అందజేసిన మాజీ ఉప సర్పం చ్ లోక శిరీష్ రెడ్డి కి ధన్యావా దాలు తెలిపారు.

# ప్రమాద బీమా లోన్ భీమా క్లైమ్ షటిల్మెంట్ జాపమెందుకు జరుగుతుంది

**లోపాలు ఎక్కడ జరుగుతు న్నాయి**

**లోన్ బీమా ప్రమాద బీమా సంబంధించిన క్లైమ్ కు కావల సిన డబ్బులు**

**ప్రభుత్వంతో మాట్లాడి అప్రూవల్ చేయించి డబ్బులు విడుదలకు కృషి**

**శనివారం లోపు ప్రమాద బీమా లోన్ బీమా క్లైయిమ్స్ పూర్తి అ ప్ లోడ్ చేసి పూర్తి చేయాలి**

**సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** ప్రమాద బీమా లోన్ బీమా క్లిన్ సెటిల్మెంట్ లో జాతీయ ఎందుకు జరుగుతుంది లోపల ఎక్కడ ఉన్నాయి కావలసిన డబ్బులు ప్రభుత్వంతో మా ట్లా డి అప్రూవల్ చేయించి డబ్బు లు విడుదలకు కృషి చేస్తానని, జాప్యం వీడాలని అని తెలంగా ణ రాష్ట్ర సర్ప్ సీఈవో దివ్య రాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం లోపు ప్రమాద భీమా లోన్ భీమా క్లైయిమ్స్ పూర్తి అ ప్ లోడ్ చేసి పూర్తి చేయాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరా జన్ ఆదేశించారు.రాష్ట్రంలోని 32 జిల్లాల డి ఆర్ డి ఓ లు, ఏపీడీ లు, బి ఎల్ డి పి ఎం లతో సో మవారం సాయంత్రం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సేర్ప్ సీఈఓ దివ్య దేవ రాజన్ గూ గుల్ మీట్ నిర్వహించారు. రాష్ట్రంలోని 32 జిల్లాలలో రా ష్ట్ర ప్రభుత్వం స్వయం సహా యక సంఘంలో ఉన్న మహిళ లు ప్రమాదవశాత్తు, సహజ మ రణం పొందితే వారికి అందవ లసినటువంటి ఇన్సూరెన్స్ డ బ్బులు పైన ఎందుకు ఇంత జా ప్యం జరుగుతుందని, ఎక్కడ లోపాలు ఉన్నాయి అని నిల దీశారు. పలు అంశాల పైన సీఈఓ జూం మీటింగ్ ద్వారా రాష్ట్రంలోని 32 జిల్లాల పిడి టిఆర్డీఏలు, ఏపీడీలు, బ్యాంక్ లింకేజీ డీపీఎం, ఏపీఎంసీ,ల తో అడిగి తెలుసుకున్నారు. అనంతరం లోన్ బీమా, ప్రమా ద బీమా క్లైమ్ సెటిల్మెంట్ కాక పోవడానికి గల కారణాలను రిజెక్ట్ ఎందుకు అవుతున్నాయ ని దానిని నివృత్తి చేయాలని అన్నారు.రాష్ట్ర శ్రీనిధి మేనేజర్ శ్రీధర్ తో సెటిల్మెంట్ క్లైయిమ్స్ కాకపోవడానికి గల కారణాల ను ఒక్కొక్కటిగా స్త్రీ నిధి చీఫ్ మేనేజర్ శ్రీధర్ గూగుల్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద బీమా లోన్ బీమాకు సంబం ధించిన డాక్యుమెంట్స్ సక్రమం గా అప్లోడ్ చేయడం లేదని, అ ప్లోడ్ చేసే ముందు స్వయం శా ఖ సంఘంలో ఉన్న తీర్మానా లు, గ్రామ సంఘానికి సంబం ధించి తీర్మానాలు, బ్యాంకు నుంచి తీసుకుంటున్న స్టేట్ మెంట్ లు, తీర్మానాలలో పొం తన లేకుండా చూపిస్తున్నార ని, సంఘాల పుస్తకాలలో లా వాదేవీలు సక్రమంగా రాయక పోవడం వల్ల చాలా చిన్నచిన్న కారణాలవల్ల రిజెక్ట్ చేయడం అవుతున్నాయని, నివృత్తి చే శారు. ఒక కలయం కు సంబం ధించిన డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసేముందు మీకు ఇచ్చిన గైడ్లై న్స్ ప్రకారం క్షుణ్ణంగా చదివి డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయా లని సూచించారు. చాలా సం ఘాలలో తీర్మానాలు చూస్తే చ నిపోయిన వ్యక్తి యొక్క లోన్ స్టాండింగ్ సక్రమంగా లేకపోవ డం, లోన్ అకౌంట్ నెంబర్ ఎ స్బిఐ అకౌంట్ నెంబర్ బ్యాంక్ నుంచి తీసుకున్న స్టేట్మెంట్ మీ ద బ్యాంక్ మేనేజర్ యొక్క సంతకాలు లేకపోవడం, స్వ యం శాఖ సంఘాలలో గ్రామ సంఘాలలో 100% సంఘ స భ్యుల సంతకాలు లేకపోవడం తదితర కారణాలవల్ల ఇన్సూ రెన్స్ క్లైయిమ్స్ అనుకున్న సమ యంలో క్లియర్ కావడం లేదని వివరించారు. ఈ సందర్భంగా సీఈఓ దివ్య దేవ రాజన్ మా ట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మండలాలలో ప్రమాద బీమా, లోన్ భీమాకు సంబంధించిన డాక్యుమెంట్స్ వచ్చే ఐదు రో జులలో పూర్తిచేసి అప్లోడ్ చేసి పంపించాలని, వాటి కావలసి న డబ్బులను ప్రభుత్వం ద్వా రా అప్రోల్ తీసుకొని వాటికి తీ సుకున్న డబ్బులు మంజూరు చేయిస్తానని చెప్పారు.ఈ గూ గుల్ జూమ్ మీటింగ్ లో సెర్ప్ బ్యాంక్ లింకేజ్ డైరెక్టర్ నరసిం హారెడ్డి, స్త్రినిది చీఫ్ మేనేజర్ శ్రీధర్, రాష్ట్రంలోని 32 జిల్లాల డి ఆర్ డి ఓ లు, ఏపీడీ లు, బ్యాంకు లింకేజీ ఏపీఎంస్, శ్రీనిధి ఆర్ ఎం లు, అసిస్టెంట్ మేనేజర్ లు తదితరులు పా ల్గొన్నారు.

# నఖిలీ పోలీసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పోలీసు యూనిఫాంలో ఉండి వాహన తనిఖీలు నిర్వ హిస్తా రు**

**సివిల్ డ్రెస్ లో పోలీసుల మం టూ వాహనాలు ఆపే ప్రయ త్నం చేసినా, తనిఖీలు చేసినా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ప్రజల వద్ద బంగారం తీయమ న్న, డబ్బులు విలువైన వస్తు వులు అడిగిన వారు పోలీసు లు కాదని ప్రజలు గ్రహించాలి**

**వెంటనే ఫిర్యాదు చేయాలి**

**పోలీసుల మంటూ జాగ్రత్తలు చెప్తూ నటించి, బంగారం తస్క రించిన దుండగులు**

**ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** సివిల్ డ్రెస్సులో పోలీసులం అంటూ వాహన తనిఖీలు ని ర్వహించినా, విలువైన ఆభర ణాలు, బంగారం అడిగినా, వారు పోలీసులు కాదనే విష యాన్ని గ్రహించి, వెంటనే ఫిర్యాదు చేయాలని ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం బేల మండలం లో నలుగురు వ్యక్తులు రెండు వాహనాలపై కొబ్బాయ్ గ్రామ శివారు వద్ద మహారాష్ట్ర నుండి వస్తున్న ఒక ద్విచక్ర వాహనంపై ఉన్న దంప తులను ఇద్దరు వ్యక్తులు ఆపి తమ పోలీసులమంటూ ముం దు రోడ్డుపై హత్య జరిగిందని వారు బంగారాన్ని లాక్కుంటు న్నారు అంటూ, జాగ్రత్తలు చె ప్పే విధంగా నటిస్తూ తమ వద్ద ఉన్న బంగారాన్ని తీసి ప్యాక్ చే సి ఇస్తామంటూ చెప్పగా, న మ్మిన బాధితులు తమ బంగా రాన్ని తీసి ఇవ్వగా, దానికి బ దులుగా వారు ముందుగానే పాకెట్లో గులకరాళ్ళను ఉంచి తిరిగి వారికి బంగారం అని ఇ వ్వడం జరిగిందని. కొద్ది దూరం వెళ్లి చూడగా అందులో గులక రాళ్లు ఉన్నాయి అని తెలుసు కొని, మోసపోయామని బాధి తులు బేల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, బేలా పోలీ స్ స్టేషన్ లో నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. వివరాలలో నలుగురు వ్యక్తులు ఇద్దరు పో లీసులుగా ఇద్దరు ప్రజలుగా నటించి బాధితులకు జాగ్రత్త లు చెప్తూనే నటించి ప్రజలను బురిడీ కొట్టిచ్చి మోసం చేశార ని తెలిపారు. ఇలాంటి మోసా లు ఇదివరకే ఉట్నూర్, ఇచ్చో డ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సివిల్ డ్రెస్ లో ఉ న్న వారూ వాహనాలను ఆపిన తనిఖీ నిర్వహించిన అప్రమ త్తంగా ఉండాలని వెంటనే వా రు మోసగాళ్లని తెలుసుకొని ఫిర్యాదు చేయాలని సూచించా రు. పోలీసులు ఎల్లప్పుడూ యూనిఫామ్ ధరించి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహిస్తుం టారని వారికి సహకరించాలని సూచించారు. పోలీసులు ఎవ రు కూడా బంగారం తీసి ఇవ్వ మని, కానీ డబ్బులు, విలువైన వస్తువులు తీసి ఇవ్వమని కా నీ అడగరు అని తెలిపారు. అ డిగిన ఎడల వారు మోసగాళ్ల ని తెలుసుకొని వారికి సహక రించకూడదని, ఫిర్యాదు చే యాలని సూచించారు. ఈ న లుగురు వ్యక్తులు బేల మండ లం లో మోసం చేసిన వారు మొదట మధ్యాహ్నం దాదాపు 12 గంటలకు నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ చాందా వద్ద కూడా మో సం చేసి బంగారాన్ని అపహరిం చారానే సమాచారాన్ని తెలిపా రు. అప్రమత్తంగా ఉంటూ నూ తన పద్ధతులలో మోసం చేస్తు న్న ఘరానా మోస గాళ్ల చెర నుండి తప్పించుకోవాలని సూ చించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీసులు వారిని ప ట్టుకునే విధంగా ప్రత్యేక బృం దాలను ఏర్పాటు చేయడం జ రిగిందని తెలిపారు.

# పిసిసిఎఫ్‌గా జిల్లా వాసికి అదనపు బాధ్యతలు



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని బోరిగామ గ్రా మానికి చెందిన ప్రస్తుతం ము ఖ్యమంత్రి కార్యదర్శిగా ఉన్న గోపిడి చంద్రశేఖర రెడ్డికి ప్రభు త్వం అదనపు బాధ్యతలు అ ప్పగించింది. తెలంగాణ రాష్ట్ర అటవీ సంరక్షణ ప్రధాన అధికా రిగా బీసీసీఎఫ్ హెచ్ ఓ ఎఫ్ ఎస్ గా రాష్ట్ర ప్రభుత్వం బాధ్య తలను అప్పగించింది. దీంతో నా అటవీ శాఖ ప్రధాన కార్యా లయం ఆర్యభవన్ లో పిసిసి ఎఫ్ గా సోమవారం బాధ్యత లు స్వీకరించారు. దీంతో ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక మారుమూల ఆదిలాబాద్ జి ల్లా నుంచి ఒక ఉన్నత స్థాయి అధికారిగా గుర్తింపు నివ్వడం పట్ల జిల్లా వాసులు హర్షం వ్య క్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞ తలు తెలియజేస్తున్నారు.




# దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**నిర్మల్ అర్బన్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)** అర్హులైన దివ్యాంగులకు డబు ల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని సోమవారం స్పందన దివ్యాం గుల సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షుడు ఇసాక్ అలీ మాట్లాడుతూ నిర్మల్ జి ల్లాలో 2016 వికలాంగుల హ క్కుల చట్టం ప్రకారం డబుల్ బె డ్ రూమ్ ఇండ్లు పంపిణీ కాలే దని, 5% ప్రభుత్వ పథకాల కో ఠ కింద ఇవ్వాలని విజ్ఞప్తి చేశా రు. అలాగే నిర్మల్ జిల్లాలో 20 16 లో వికలాంగుల హక్కుల చట్టం యొక్క అవగాహన కా ర్యక్రమాలు ఏర్పాటు చేయాల ని కోరారు. ఇందులో శివకుమా ర్, వినోద్ కుమార్, వాసీమ్ ఉ ద్దీన్ తదితరులు ఉన్నారు.



## రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్21 ( ప్రజాజ్యోతి )** రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. జిల్లా లోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిడిఎం నాబార్డ్ వీరభద్రుడు, సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ మాఫియాను పెంచి పోషిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే

### కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజక వర్గం ఇంచార్జి కంది

**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లో భూకబ్జాలకు పాల్పడుతూ స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ ల్యాండ్ మాఫి యాను పెంచి పోషిస్తున్నాడని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆరోపించారు.సోమవారం తన క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం లో ఆయ న మాట్లాడుతూ ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగారు.ప్రభుత్వ అసైన్డ్ భూములు కబ్జా చేస్తూ పేదల నోట్లో మట్టికొడుతున్నా డని మండి పడ్డారు. అంతే కా కుండా తన అక్రమాలకు అడ్డు వచ్చేవారిపై , అన్యాయాన్ని ప్ర శ్నించే వారిపై భౌతిక దాడులు కూడా చేయించారని ఆరోపిం చారు. అతని ఆర్థిక రాజకీయ ఎదగుదలకోసం ఎవరి జీవితా న్నైనా ఫణంగా పెట్టడానికి సి ద్ధంగా ఉంటారన్నారు. చివరికి ఏమీ తెలియని ఆవేశ పరుడై న తన కుమారుడిని కూడా ఉ సిగొల్పి దాడులకు ప్రేరేపిస్తార ని అన్నారు. ఎక్కడ తన అవి నీతి అక్రమాల బాగోతం బయ ట పడుతుందోనన్న భయంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రు లతో అంటకాగుతున్నారని వి మర్శించారు. తనను కాంగ్రెస్ ఎమ్మెల్యే నే అనుకోని వ్యవహ రించండని నిస్సిగ్గుగా వారితో మాట్లాడారని స్వయానా ఒకరి ద్దరు మంత్రులే ఈ విషయాన్ని చెప్పినట్టు వివరించారు. తను చెబుతున్నది నిజమని తడి బ ట్టలతో ఆలయంలో ప్రమాణం చేస్తానని మరి కాదు అబద్ధమ ని ఆయన ప్రమాణం చేస్తరా అ ని సవాల్ విసిరారు. తన సవా ల్ కి రేపటి లోగా ప్రతి స్పందిం చాలని మరో మారు సవాల్ చే సారుఇలాంటి భూకబ్జాకోరు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి క్షమించ దన్నారు.అనంతరం ఇటీవల భూభారతి సదస్సులో పాల్గొ న్నందుకు మంత్రులు పొంగులే టి శ్రీనివాస్ రెడ్డి ,ఇంచార్జి మం త్రి సీతక్కలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం సూ పర్ సక్సెస్ అయిందని పాల్గొని విజయవంతం చేసిన నాయకు లకు, అధికారులకు, రైతులకు, ప్రజలకు తన అభిమానులకు కృతజ్ఞతలు తెలియ చేసారు. ఆదిలాబాద్ జిల్లాలో కొత్త మం డలమైన భోరజ్ ను పైలెట్ ప్రా జెక్టుగా కింద తీసుకొని ఇక్కడి కి రావడం హర్షనీయమన్నారు. మా జిల్లాను సందర్శించాలన్న తన కోరికను మన్నించి వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మ రోమారుధన్యవాదాలుతెలిపారు. భూభారతి రైతుల సమస్య ల పరిష్కారానికి ఒక చక్కటి వేదిక అని తెలిపారు. గత బీ ఆర్ఎస్ పాలలో ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు ప డ్డారన్నారు. అనేక మంది తమ భూములు కోల్పోయారన్నారు. ఆడపిల్ల పెళ్లి చేయడానికి భూ ములమ్మాలన్నా ధరణి లో కష్ట మైందన్నారు .కాని భూభారతి ఒక వందేళ్ళపాటు నిలిచి పో యే చారిత్రాత్మక ప్రాజెక్టు అ న్నారు. సీయం రేవంత్ రెడ్డి ధరణిని బంగాళాఖాతంలో కలి పేస్తానన్న తన మాటను నెరవే ర్చుకున్నారన్నారు. భూభారతి చట్టాన్ని పేదల కోసం తీసుకొ చ్చారన్నారు .ఇక ప్రభుత్వం అ త్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి న సన్న బియ్యం పథకాన్ని కూ డా ప్రజలు ఆదరి స్తున్నారని అన్నారు.సన్నబియ్యం పంపిణి పట్ల పేదలు హర్షం వ్యక్తం చే స్తున్నారన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం కూడా చేయడం జరిగిందన్నా రు. సీఎం రేవంత్ రెడ్డికి సన్న బియ్యం లబ్ధిదారులు కృతజ్ఞ తలు తెలుపుతున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వం



నడుపు తున్నపార్టీలో ఉండడం అదృ ష్టంగా భావిస్తున్నానన్నారు. అనేక సంక్షేమ పథకాలు కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు తీసుకు వచ్చిందన్నారు. 22 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభు త్వందే అన్నారు.ఆర్థిక లోటు ను భర్తీ చేయడానికి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో వేల కో ట్ల పెట్టుబడులు తీసుకొస్తున్నా రన్నారు. అనేక సంక్షేమ పథకా లు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్ర భుత్వం మంచి ప్రజాపాలన సా గిస్తుందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యో గ యువతకు మంచి ఉపాధి కల్పిస్తున్నారని వివరించారు. అదిలాబాదుకు ఏయిర్ పోర్ట్ తీసుకొస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారన్నారు. ఆదిలాబాద్ ప్ర జలందరి తరపున రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. ఆదిలాబాద్ పట్టణానికి వేపవిలో తాగునీ టి ఎద్దడిని తీర్చుడం కోసం లాండసాంగ్వి పంప్ హౌజ్ మ రమ్మత్తుల కోసం నిధులు కేటా యించారన్నారు. అంతేకాక చె క్ డ్యాముల నిర్మాణం కోసం40 కోట్ల ప్రతిపాదనలని రాష్ట్ర ప్ర భుత్వానికి పంపిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్త లు, నాయకులు ప్రజల్లోకి బ లంగా తీసు కెళ్లాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,తాజా మాజీ కౌన్సిలర్లు కలాల శ్రీని వాస్, బండారి సతీష్, సంద న ర్సింగ్,యెల్మెల్వార్ రామ్ కు మార్, ఆవుల వెంకన్న, షేక్ ఇమ్రాన్, జాఫర్ అహ్మద్, నా యకులు లోక ప్రవీణ్ రెడ్డి, బూ ర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, మునిగేల విట్టల్,ఎం. ఏ షకీల్, ఎం.ఏ కయ్యూమ్,యెల్టీ భోజా రెడ్డి, సుధాకర్ గౌడ్, అశోక్, సా హెబ్ రావు, చంద్రకాంత్ రెడ్డి, సాహెబ్రావు, ముక్కెర సంతో ష్, ప్రభాకర్, ఎల్మ రామ్ రెడ్డి, మినుకు నారాయణ్ రెడ్డి, ని మ్మల ప్రభాకర్, పట్టేపు వసం త్, తానాజీ, పెందూర్ మోహ న్, మోసిన్, నిమ్మల గౌతమ్ రెడ్డి, చంటి తదితరులు పాల్గొ న్నారు.

# ప్రతి ఒక్క పోలీసుకు విధులలో నిజాయితీ తప్పనిసరి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

### ప్రతి ఒక్క పోలీసు కు సమాన మైన విధులను కేటాయించాలి

### ప్రత్యేకంగా సాయుధ పోలీసు కు క్రమశిక్షణ ముఖ్యం

### సిబ్బందికి ఎలాంటి సమస్య లు, ఇబ్బందులు ఉన్నా పరిష్కరిస్తానని హామీ

### పోలీసు సాయుధ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

### సాయిధ కార్యాలయంలోని అ న్ని విభాగాలను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ





**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** సాయుధ పోలీసు సిబ్బందికి క్రమశిక్షణతో పాటు నిజాయితీ తప్పని సరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు సాయుధ ము ఖ్య కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భం గా సిబ్బందితో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విధులను నిర్ల క్ష్యాన్ని వహించకూడదని తెలి పారు. సిబ్బంది కేటాయించిన విధులను సమయపాలన పా టిస్తూ సక్రమంగా నిర్వహించా లి అని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు అనవ సరంగా గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. యువ పోలీసులకు సాంకేతికపరమైన విధులను కేటాయించడం జరుగుతుం దని, ఉత్సాహం ఉన్నవారికి సంబంధిత విభాగాలలో విధు లను కేటాయించడం జరుగు తుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలె త్తినప్పుడు సాయుధ పోలీసు లు సంసిద్ధంగా ఉంటూ ఎల్ల వే ళలా అప్రమత్తమై ఉండాలని సూచించారు. విధులలో ఎ లాంటి సమస్యలున్నా, ఇబ్బం దు లున్నా తన వద్దకు వచ్చి తెలియజేయాలని, వాటిని స త్వరమే పరిష్కరించే దిశగా కృ షి చేస్తానని తెలిపారు. సిబ్బం ది వారికి ఉన్నటువంటి సెలవు దినాలను ఎలాంటి ఇబ్బందు లు లేకుండా మంజూరు చేయా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ పార్టీ సి బ్బంది విధులలో లాఠీ ని తప్ప కుండా తీసుకువెళ్లాలని సూ చించారు. సిబ్బంది విధులను రొటేషన్ పద్ధతిలో నిర్వహించా లని అధికారులకు సూచించా రు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒ క్కరికి విడతలవారీగా సమాన మైన విధులు కేటాయించి ఎ లాంటి భేద భావాలు లేకుండా చూడాలని అధికారులను ఆదే శించారు. అదే విధంగా పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఉన్న మోటార్ వెహికల్ అధికారి కార్యాల యాన్ని, పోలీసులు వినియోగి స్తున్న వాహనాలను, వాటి రి కార్డులను పరిశీలించారు. పో లీస్ హెడ్ క్వార్టర్స్ లోని స్టోర్స్ విభాగాన్ని పరిశీలించారు. త దుపరి హెూంగార్డ్ కార్యాలయ ము ను పరిశీలించి హెూంగార్డు సిబ్బంది చేస్తున్న విధులపై ప ర్యవేక్షణ తప్పనిసరిగా ఉండా లని సూచించారు. ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను తెలుసుకొని వారు సర్వీస్ నందు చేసిన వి షయాలను ఒక రికార్డు లో పొందుపరచాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ ము రళి, ఎన్ చంద్రశేఖర్, బి శ్రీపా ల్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రాకే ష్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.